క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: నాచారం ఇండోర్ సబ్‌స్టేషన్, 11 కేవీ వైజయంతి ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని నాచారం విద్యుత్ ఏఈ తెలిపారు. బాబానగర్, రవీంద్ర నగర్, రాఘవేంద్రనగర్, దుర్గానగర్, కార్తికే యనగర్ కాలనీలో విద్యుత్ అంతరాయం ఉం టుందని పేర్కొన్నారు.

వైభవంగా 17వ బ్రహ్మోత్సవాలు



బోడుప్పల్: పెంటారెడ్డి కాలనీలోని శ్రీమాతా నిమిషాంబిక దేవి ఆలయ 17వ బ్రహ్మోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చ కులు చంద్రశేఖర్‌శర్మ మాట్లాడుతూ మొదటి రోజు పూజా కార్యక్రమంలో భాగంగా వేద స్వస్తి, గణపతి పూజ, పుణ్యాహవచనం, మం డప దేవతా పూజలు, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, అంకుమార్పన, ధ్వజారోహణ, కలశ స్థాపన, మూలమంత్ర హోమం, హారతి మంత్ర పుష్పం, చతుర్వేద స్వస్తి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొరిచర్ల అశోక్‌కుమార్, కోశాధికారి నాంపల్లి రమేష్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు



మౌలాలి: సాయినాథపురంలోని పార్కులో మంగళవారం జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య సిబ్బం దికి వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వ హించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి సిబ్బందికి పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో ఏఎంవోహెచ్ వెంకటరమణ, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు, ఎస్‌ఎ ఫ్‌ఏలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం పనుల్లో నాణ్యతలో రాజీలేదు

మల్లాపూర్: నాచారం కార్తికేయనగర్ ప్రధాన రహదారిలో రూ.80 లక్షలతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల్లో నాణ్యతలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. మంగళవారం వంతెన కింద భాగమైన రాఫ్ట్ పనులను ఇంజినీరింగ్ అధికా రులతో కలిసి పరిశీలించారు. నాణ్యతలో లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. కార్యక్రమంలో నాచారం ఏఈ లింగా రావు, గ్రేటర్ బీఆర్‌ఎస్ నేతలు సాయిజెన్‌శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ సరే.. అక్కడ పరిస్థితి ఏంటి..?

- అక్రమాలపై అధికారుల ఉక్కుపాదం
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- ఏకంగా పార్క్ స్థలం కబ్జాకు గురైందని ఆరోపణలు
- స్థానికంగా చర్చనీయాంశంగా ఓ పార్క్ అంశం



ఏఎస్‌రావునగర్ అణుపురం కాలనీ పార్క్ స్థలంలో నిర్మాణాలు కూల్చివేస్తున్న అధికారులు

కాప్రా: అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు గ్రేటర్ హైదరాబాద్ కాప్రా సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు.. ఏఎస్‌రావునగర్ డివి జన్ అణుపురం కాలనీలోని జీహెచ్‌ఎంసీ పార్క్ స్థలంలో అక్రమంగా కొందరు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు.. కుషాయిగూడ పోలీ సుల భద్రత మధ్య నిర్మాణాలను కూల్చివేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని జీహెచ్‌ఎంసీ అధి కారులు హెచ్చరించారు. ఇదిలా ఉండగా మరో వైపు కాప్రా డివిజన్ అశోక్‌కాలనీ సమీపంలోని సాధన విహార్‌లో ఏకంగా ఓ పార్క్ స్థలాన్నే కబ్జా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లే అవు ట్‌ను తారుమారు చేసి పార్క్ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినట్లు స్థానికంగా కొందరు వ్యక్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై పలువురు కాప్రా సర్కిల్ అధికారులను వివరణ కోరగా అది జోనల్ కమిషనర్ పరిధిలోని అంశం తమకు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నట్లు పలు వురు స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంలో ఓ వ్యక్తి తాను రాష్ట్ర కేబినెట్‌లోని ఓ కీలక మంత్రి అనుచరుడినని చెప్పుకుంటున్నారని.. అందుకే ఎవరూ ఏం అనలేకపోతున్నారని స్థానికంగా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలు సరే.. మరి ఇక్కడ ఇంత పెద్ద నిర్మాణాలు చేపడితే చర్యలుండవా అని ప్రశ్నిస్తున్నారు స్థానికులు. స్థానికంగా ఆరోపణలను పక్కనపెడితే.. అసలు సాధన విహార్‌లో పార్క్ స్థలాన్ని మాయం చేశారనేది వాస్తవమేనా..? ఒకవేళ ఆరోపణలు నిజమైతే అధికారులు ఏం చేస్తున్నారు.. మరి స్థానికంగా ఇంత చర్చ జరుగుతున్నా అధికారులకు ఈ విషయం గురించి తెలియదా..? లేదా తెలిసీ తెలి యనట్లు ఉంటున్నారా..? నిజంగా సదరు ఓ వ్యక్తి కేబినెట్‌లోని కీలక మంత్రికి అనుచరుడిననే మాట వాస్తవమేనా.. అందుకే అధికారులు



అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదా..? లేదా ఇవన్నీ ఆరోపణలు మాత్రమేనా.. ఇలా కాప్రా డివిజన్ పరిధిలో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలి పోతుంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ స్థలం పార్క్ స్థలం కాకపోతే ఓకే.. అలా కాకుండా లే అవుట్‌ను తారుమారు చేశారనే ఆరోపణలే నిజ మైతే.. ఇంతకన్నా దారుణం మరొకటి ఉండదని స్థానికంగా మరికొందరు చర్చించుకుంటున్నారు. మరి ఇప్పటికైనా ఆరోపణలపై సంబంధిత అధి కారులు స్పందించి నిజనిజాలు నిగ్గుతేలుస్తారో లేదో చూడాలి.

రైల్‌విహార్ కాలనీలో కార్పొరేటర్ మార్నింగ్ వాక్

కుషాయిగూడ: స్థానిక సమస్యలపై కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మంగళవారం డివిజన్ పరిధిలోని రైల్‌విహార్ కాలనీలో మార్నింగ్ వాక్ చేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, యూజీడీ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటించిన ఆమె సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ముఖ్యంగా కాలనీలో దెబ్బతిన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కుల్లో పిచ్చిమొక్కలు, లో వోల్టే జీ, వీధి దీపాల సమస్యలను కాలనీవాసుల ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కాలనీలోని అసోసియే షన్ స్థలంలో మినీ ఫంక్షన్‌హాల్ నిర్మాణ చేయాలని కోరారు. సమస్యలపై తక్షణమే స్పందించిన కార్పొ రేటర్ యూజీడీ సిబ్బందితో మాట్లాడి 60 మీటర్ల ఔట్‌లెట్ ప్రతిపాదనలు చేయాలన్నారు. హార్టికల్చ ర్ అధికారులతో మాట్లాడి పార్కులో పేరుకుపో యిన పిచ్చిమొక్కలను తొలగించాలని ఆదేశిం చారు. అసోసియేషన్ స్థలంలో మినీ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. లోవోల్టేజీ, వీధి దీపాల సమ స్యలపై ట్రాన్స్ కో అధికారులతో మాట్లాడి తక్ష



రైల్‌విహార్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

ణమే సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసు కోవాలన్నారు. రైల్‌విహార్ కాలనీలో గుర్తించిన సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇంజినీ రింగ్ ఏఈ స్వరూప, యూజీడీ, వాటర్‌వర్క్స్ సిబ్బంది కరుణాకర్, ఉదయ్, నరసింహతో పాటుగా కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు ప్రభు, బీఆర్‌ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మక్ లక్ష్మీనర్సమ్మ మృతి



బొమ్మక్ లక్ష్మీనర్సమ్మ(ఫైల్)

బోడుప్పల్: సినీ నిర్మాత బొమ్మక్ మురళి మాతృమూర్తి బొమ్మక్ లక్ష్మీన ర్సమ్మ మంగళవారం పరమపదించారు. కాం గ్రెస్ మేడ్చల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ తోట కూర వజ్రేష్ యాదవ్, కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, నేతలు బొమ్మక్ రమేష్, దొంతి లింగం, బొమ్మక్ పర మేశ్, తోటకూర మల్లేష్ యాదవ్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లక్ష్మీనర్సమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరారు.

కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: 20వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగ ర్‌లో కిశోర్ అనే వ్యక్తి ఇంట్లో విద్యుత్ హెచ్చు తగ్గులతో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లోని గృహోప కరణ వస్తువులు కాలి పోయాయి. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.60 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి షార్ట్ సర్క్యూట్ జరిగి వారం రోజులు కావస్తున్నా, అధికారులు ఘటనపై దర్యాప్తు చేపట్టకపోవడం, బాధితుడికి పరిహారం అందించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్ర మంలో కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, బొ మ్మక్ కళ్యాణ్‌కుమార్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నేతలు వెం కటేశ్‌గుప్తా, తోటకూర మల్లేష్‌యాదవ్, పోగుల దిలీప్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, తోటకూర చందర్‌యా దవ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందించి సత్కరిస్తున్న స్కూల్ యాజమాన్యం

మౌలాలి: జాతీయ స్థాయి ఎక్స్‌ప్లోరా ఒలింపి యాడ్ పోటీ పరీక్షల్లో ఓల్డ్ సఫిల్‌గూడ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. జాతీయ స్థాయిలో 10వ తరగతికి చెందిన అశ్రిత 1వ ర్యాంకు, 9వ తరగతికి చెందిన తేజస్విని 1వ ర్యాంకు, 8వ తరగతికి చెందిన సంతోషి 2వ ర్యాంకులు సాధించారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించారు. ర్యాం కులు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ రాజు సంగని, డైరెక్టర్ ఈ.చంద్రమౌళి, జోనల్ మేనేజర్ ఎల్.బుచ్చిరెడ్డి, ప్రిన్సిపల్ వై.జాన్ సురేష్‌బాబు, ఉపాధ్యాయులు అభి నందించి సత్కరించారు.

పది.. వైద్యం ప్రశంసనీయం..

కుషాయిగూడ: కేవలం రూ.10కే వైద్యం అం దించడం ప్రశంసనీయమని గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రాంమోహన్ అన్నారు. చర్ల పల్లి డివిజన్ పరిధిలోని విద్యామారుతీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సిరి అభయ ఆసుప త్రిని మంగళవారం ఆయన నాగారం మున్సి పల్ చైర్మన్ చంద్రారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చౌకగా వైద్య సాయం అందించాలనే సామాజిక భావన గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలన్నారు. అంతేగాకుండా 50 రాయితీపై వైద్య పరీక్షలు చేసేందుకు ముం దుకు వచ్చిన సిరి అభయ ఆసుపత్రిని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో డాక్టర్ సంతోష్, డాక్టర్ సతీష్, బీఆర్‌ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, విద్యా సాగర్, బొడిగె ప్రభుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మాజీ మేయర్ బొంతు రాంమోహన్ తదితరులు

అమ్మో.. ట్రాఫిక్ నరకం



మేడిపల్లి: ఉప్పల్ నుంచి నారపల్లి సీపీఆర్‌ఐ వరకు ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిత్యం ఘట్‌కేసర్ వైపు నుంచి నగ రానికి వచ్చే వాహనదారులతో పాటు నగరం నుంచి ఘట్‌కేసర్, యాదాద్రి, వరంగల్ వైపు వెళ్లే వాహనదా రులు నరకం అనుభవిస్తున్నారు. పెద్దపెద్ద గుంత లతో పాటు అస్తవ్యస్తంగా మారిన రహదారిపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. దానికి తోడు పెద్దఎత్తున దుమ్ము కారణంగా అవస్థలు పడుతున్నారు. లారీలు, డీసీఎంలు వేగం గా ప్రయాణిస్తుండటంతో ఇప్పటి వరకు ఎన్నో ప్రమాదాలు జరిగాయి. మంగళవారం రాత్రి 9 గం టల ప్రాంతంలో ఓ లారీ నిలిచిపోవడంతో అటు, ఇటు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దాదాపు రెండు గంటల వరకు ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్‌లో అంబులెన్స్‌ను చిక్కుకుపోవ డంతో వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రహదారిపై ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడు తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలకు నరకం చూపిస్తున్నారని, నిత్యం వేల సంఖ్యలో ప్రజలు ఇబ్బందులు పడు తున్నా పట్టదా అని పలువురు వాహనదారులు చర్చించుకున్నారు. కొంతమంది బస్సులో ప్రయాణి స్తున్న వారు బస్సు దిగి నడుచుకుంటూ వెళ్లిపో యారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.



మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

మల్కాజిగిరి: ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్ప నకు చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కళ్యాణ్‌నగర్‌లో రూ.70 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో యూజీడీ, తాగునీటి పైపులైన్లు పూర్తయిన తర్వాత సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామన్నారు. కార్య క్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, జీపీస్వీ నతీష్‌కుమార్, గుండా నిరంజన్, బాబు, సత్యనారాయణ, సంపత్, సం తోష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

నేరెడ్‌మెట్‌లోని వీరాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

వీరారెడ్డినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 'కంటి వెలుగు'

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరి ధిలోని 26వ డివిజన్ వీరారెడ్డినగర్ కాలనీ కమ్యూ నిటీ హాల్‌లో మంగళవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బుధవారం నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందని, ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్, కార్పొరేటర్ పొద్దుటూరి శోభారాణి వెంకటేశ్‌గుప్తా, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమంలో మేయర్ బుచ్చిరెడ్డి

నేడు విగ్రహాల ప్రతిష్ఠ

రామంతాపూర్: చిన్న చెరువు సమీపంలోని శ్రీగంగా లక్ష్మీ భవాని అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో స్థానిక గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే విజయ గణపతి, శివలింగం, నవగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని గంగపుత్ర సంఘం అధ్యక్షులు ధీటి మల్లయ్య, ఆలయ అధ్యక్షులు పూస సత్తయ్య తెలిపారు. మంత్రి చామ కూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు బేతి సుభాష్‌రెడ్డి, ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెం కట్‌రావు, మందముల రజితా పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరే టర్ గంధం జ్యోత్స్న తదితరులు హాజరవుతారని తెలిపారు.

వెంకటాపురం డివిజన్ అభివృద్ధికి కృషి



కానాజీగూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబితకిషోర్

అల్వాల్: వెంకటాపురం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని కానాజీ గూడలో నూతనంగా నిర్మించనున్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సం దర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తు న్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు టీవీ భాస్కర్, అనిల్‌కిషోర్‌గౌడ్, శ్యాంసుందర్, ప్రభాకర్, సయ్యద్ మోసీన్, మల్లేష్, ముత్యాలు, లక్ష్మి, రమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

మల్లాపూర్: సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని మంగళవారం నాచారం పారిశ్రామికవాడలోని పలు ప్రాంతాల్లో సీఐ టీయూ జెండాలను సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి పి.గణేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు సీఐటీయూ ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాలపై సీఐటీయూ అనేక పోరాటాలు చేసిందన్నారు. భవిష్యత్‌లో జరిగే పోరాటంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. కార్యక్ర మంలో సీఐటీయూ నేతలు అబ్దుల్లా, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాము, సంతోష్, బాలరాజ్, శ్రీహరి, అల్తాఫ్, నారాయణరెడ్డి, నరేం దర్, కవిత, అంజమ్మ, శ్యామల, అండాలు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



నాచారం పారిశ్రామికవాడలో సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న గణేష్

పెండింగ్ సమస్యలపై దృష్టి సారించండి

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ పరిధిలో పెం డింగ్ సమస్యలపై దృష్టి సారించాలని కార్పొరేటర్ శ్రవణ్ జలమండలి జీఎం సునీల్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీరు సరిగ్గా రావడంలేదని ఆయన దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఓల్డ్ నేరెడ్‌మెట్, కృపానంద్ అపార్ట్‌మెం ట్స్, బలరాంనగర్, కృష్ణనగర్, ఎస్పీనగర్ ప్రాంతాల్లో యూజీడీ పైపులైన్లు దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో నూతన పైపులైన్ వేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు.



అభివృద్ధి పనులకు ప్రాధాన్యం



రవీంద్రనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



చర్లపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే ఎజెండాగా తీసుకొని అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. హబ్సిగూడ డివిజన్ రవీం ద్రనగర్ కాలనీలో ఎమ్మెల్యే సీడీపీ నిధులు రూ.50 లక్షలతో సీసీరోడ్డు అభివృద్ధి పనులను మంగళ వారం ఆయన కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటికే భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేశామని, పెండిం గ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ఆసీఫ్ అలీ, ఉప్పల్ సర్కిల్ డీఈ చందన, శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీధర్, నగేష్, శ్రీధర్, కాలనీవాసులు మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రామిరెడ్డి, భాగ్యలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

మల్లాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు బొల్లంపల్లి బోస్‌బాబు(వంశీ) తన అనుచరులతో కలిసి మంగళవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, వాసుదేవగౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన కృష్ణకుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును మంగళవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా అందచేశారు. కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్, సతీష్, భాస్కర్‌రెడ్డి, వాసుదేవగౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం

కుషాయిగూడ: ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభి వృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. చర్లపల్లి డివి జన్ పరిధిలోని సాయినగర్‌లో రూ.88 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ.92 లక్షలతో నాగార్జున నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం, ఆదర్శనగ ర్‌లో రూ.22 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదే వితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంజి నీరింగ్ ఏఈ స్వరూప, మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, సప్పిడి శ్రీనివా స్‌రెడ్డి, డప్పు గిరిబాబు, అనిల్ ముదిరాజ్, వినోద్, గంప కృష్ణ, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించి..

కుషాయిగూడ కూరగాయాల మార్కెట్‌ను మంగళ వారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సందర్శిం చారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రతినిధులతో మాట్లాడారు. మార్కెట్‌లో రేకులషెడ్లు, ఫ్లోరింగ్ వంటి పలు సమస్యలను వర్తకసంఘం ప్రతిని ధులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆయన మార్కెట్‌లోని సమస్యలకు పరిష్కారం లభించేలా చూస్తానన్నారు. కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు ఆకిడి శ్రీనివా స్‌రెడ్డి, బెల్లం కృష్ణ, మహేష్, భూపతి వెంకటేష్, రాములు నాయక్, సుధాకర్, ఆంజనేయులు, పుట్ట రవీందర్, రవినాయక్, సూర్యకుమార్, యాదగిరి, రమేష్, బీఆర్‌ఎస్ నాయకులు అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.